## మదన్‌లాల్ మృతిపట్ల బీఆర్ఎస్ సంతాపం



వైరాటౌన్: మదన్‌లాల్‌కు నివాళి అర్పిస్తున్న నాయకులు

సత్తుపల్లి/పెనుబల్లి/ఎర్రుపాలెం/తల్లాడ/వైరాటౌన్, మే 27: వైరా మాజీఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకులు బానో త్ మదన్‌లాల్ గుండెపోటుతో మంగళవారం తె ల్లవారు జామున మృతిచెందారు. ఆయన మృతిపట్ల ఆయా మండలాల బీఆర్ఎస్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సంతాపం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మదన్ లాల్ ప్రజా సేవ కోసం సర్పంచ్ స్థాయి నుంచి ఎమ్మెల్యే స్థాయి వరకు ఎదిగారని, ప్రజా సేవకే తన జీవితాన్ని అంకితం చేశారన్నారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటన్నారు. వారి ఆత్మకు శాంతిచేకూరాలని ఆకాంక్షించారు.

## యోగాపై అవగాహన సదస్సు



పెనుబల్లి: యోగాపై శిక్షణ ఇస్తున్న ఆరోగ్య సిబ్బంది

పెనుబల్లి, మే 27: అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పెనుబల్లి ఆయూష్ విభాగానికి చెందిన హోమియోపతి వైద్యులు డాక్టర్ శ్రీనివాస్‌నాయక్ ఆధ్వర్యంలో మండలంలోని లంకాసాగర్ పీహెచ్‌సీ, వీఎం.బంజర గ్రామపంచాయతీ వద్ద మంగళ వారం యోగా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. డాక్టర్ శ్రీనివాస్‌నాయక్ మాట్లా డుతూ ప్రతిరోజూ యోగా చేయడం వల్ల బీపీ, షుగర్, అల్సర్, మానసిక ఒత్తిడి, తది తర సమస్యలను నుంచి బయటపడవచ్చన్నారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాస్, లంక సాగర్ పీహెచ్‌సీ ఆరోగ్య పర్యవేక్షకులు బీ.నాగేశ్వరరావు, ఎంఎల్‌హెచ్‌పీ అలేఖ్య, ఏఎఎ న్ఎంలు బేగంరాణి, ఆశాలు, గ్రామపంచాయతీ సెక్రటరీ శిరీష పాల్గొన్నారు.

**తల్లాడలో..**




తల్లాడ: శిక్షణలో పాల్గొన్న వైద్యసిబ్బంది

తల్లాడ, మే 27: అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మంగళవారం నుంచి 25 రోజుల పాటు జరిగే యోగా వేడుకల్లో భాగంగా మంగళవారం రైతువేదికలో తల్లాడ హమియోపతి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ నీలిమ ఆధ్వర్యంలో రైతులకు యోగాపై శిక్షణ ఇచ్చారు. కొన్ని ఆసనాలను వేయించి వాటిపై అవగాహన కల్పించారు. ప్రతిరోజు మన దైనందిన కార్యక్రమాలతో పాటు, ఆసనాలను వేయడం ద్వారా మన ఆరోగ్యాన్ని మెరుగుపర్చుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో హెల్త్‌సూపర్‌వైజర్ భాస్కర్, పెద్ద పుల్లయ్య, భద్రమ్మ, యోగా ఇన్‌స్ట్రక్టర్ శ్రీదేవి, హోమియో సిబ్బంది గౌతమి, జాన్‌బీ, ఏఎన్ఎంలు , ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## 'మిస్ట్'లో పది రోజుల శిక్షణ



మాట్లాడుతున్న శిక్షణ నిర్వాహకులు

సత్తుపల్లిటౌన్, మే 27: స్థానిక మదర్‌థెరిస్సా ఇంజినీరింగ్ కళాశాలలో 10 రోజుల పాటు సివిల్ బ్రాంచ్ విద్యార్థులకు కాంటర్ క్యాడ్ విజయవాడ ఆధ్వర్యంలో సోమవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కళాశాలలో జరిగిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సీ.హరికృష్ణ మాట్లాడుతూ ఈ శిక్షణలో ప్రస్తుత సమాజంలో కాలానుగుణ మారుతున్న అత్యాధునిక సాంకేతికతను ఇంజినీరింగ్ విద్యార్థులు ఉపయోగించుకొని వారి మీద సంపదను అభివృద్ధి చేసుకోవాలన్నారు. స్టాడ్‌ప్రో అనే సాఫ్ట్‌వేర్ ద్వారా సివిల్ ఇంజినీరింగ్ విభాగంలో ఆధునిక నిర్మాణాలను విశ్లేషణ చేయడానికి ఉపయోగపడుతుందన్నారు. కాంటర్‌క్యాడ్ విజయవాడ శిక్షణ నిర్వాహకుడు ఎం.రాహుల్‌కుమార్ ఆధ్వర్యంలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఈఈఈ విభాగాధిపతి డాక్టర్ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి, సివిల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఎల్ఎస్.ఇంద్రసేనారెడ్డి, కన్వీనర్ ఎస్‌డీ.సాజిద్, సివిల్ ఇంజినీరింగ్ విభాగం అధ్యాపకులు పాల్గొన్నారు.

## భాగ్యరెడ్డి వర్మ జయంతిని అధికారికంగా నిర్వహించాలి

తిరుమలాయపాలెం, మే 27: భాగ్యరెడ్డి వర్మ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరుతూ ప్రజాసంఘాల జేఏసీ ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ విల్సన్‌కు వినతిపత్రం అందజేశారు. భాగ్యరెడ్డి వర్మ చేసిన సేవలను ప్రభుత్వం గుర్తిం చాలని కోరారు. జేఏసీ పాలేరు నియోజకవర్గ కన్వీనర్ మందడి ఇజ్రాయిల్ పాల్గొన్నారు.

## గోశాలలకు దాణా వితరణ

రఘునాథపాలెం, మే 27 : ఖమ్మం నగరానికి చెందిన స్థంభాద్రి సేవా సమితి వారు మంగళవారం ఖమ్మం నగరంలోని గొల్లగూడెం, టేకులపల్లిలోని గోశాలలకు రూ.50 వేల దాణా వితరణ చేశారు. సమితి కన్వీనర్ తూములూరి లక్ష్మీనరసింహారావు, సూరినేటి మల్లేశం, జంగిలి రమణ, సుంకర యల్లారావు, మోతుకూరి భద్రయ్య, సంపత్‌కుమార్, మురళి, నవీన్, భాస్కర్, శ్రీనివాసరావు, సంతోష్, సుధీర్, రమణారెడ్డి పాల్గొన్నారు.

# దుమ్ముగూడెం ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయాలి




మాట్లాడుతున్న రైతుసంఘం రాష్ట్ర నాయకులు నున్నా నాగేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి రాంబాబు

బోనకల్లు, మే 27: దుమ్ముగూడెం ప్రాజెక్టును పూర్తి చేసి గోదావరి జలాలను పాలేరులో కలపాలని, దీంతో ఖమ్మం జిల్లా వ్యవసాయ రంగం పూర్తిస్థాయిలో అభివృద్ధి సాధిస్తుందని తెలంగాణ రైతుసంఘం జిల్లా ప్రధాన కార్య దర్శి బొంతు రాంబాబు అన్నారు. మంగళవారం మండ లంలోని రావినూతల గ్రామంలో సంఘం మండల అధ్య క్షుడు కొమ్మినేని నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన రైతు సంఘం మండల సదస్సులో ఆయన మాట్లాడారు. గోదా వరి జలాలను పాలేరులో కలపకుండా, భద్రాద్రి కొత్త గూడెం జిల్లా మీదుగా ఆంధ్రాలో కలిపేందుకు జిల్లా మం త్రులు కుట్ర పన్నుతున్నారని విమర్శించారు. గతంలో పాలేరులో కలిపేందుకు దుమ్ముగూడెం ప్రాజెక్టును రూప కల్పన చేయగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం దానిని అమలు చేయకుండా మరోప్రణాళికను రూపొందిస్తుందన్నారు. దీనివల్ల ఖమ్మం జిల్లాలో వ్యవ సాయ రంగం తీవ్రంగా నష్టపోతుందన్నారు. పంటలు ఎలా పండుతాయో తెలియని వారితో వ్యవసాయ కమిటీ వేస్తే లాభం ఏమిటని ప్రశ్నించారు. రైతులు పంటలకు మద్దతు ధర ప్రకటించి మార్కెట్ సౌకర్యం కల్పించాలని, అప్పుడే రైతులకు న్యాయం జరుగతుందన్నారు. దేశంలో వ్యవసాయ రంగం తీవ్ర సంక్షభంలో కూరుకుపోయిం దని, ఫలితంగా అనేకమంది రైతులు ఆత్మహత్యలు చేసు కుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుసంఘం రాష్ట్ర నాయకులు నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ స్వామి నాథన్ కమిషన్ సిఫారసులతోనే దేశంలో వ్యవసాయ రంగం అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. పెట్టుబడికి 50 శాతం కలిపి పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. యూపీఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే స్వామినాథన్ కమిషన్ నియమించారని ఆ కమిషన్ కేవలం ఆరు నెలల వ్యవధిలో నివేదిక ఇచ్చింద న్నారు. ఆ నివేదికను యూపీఏ ప్రభుత్వం అమోదించిం దన్నారు. బీజేపీ అనుసరిస్తున్న వ్యవసాయ విధానాల వల్ల కార్పొరేట్ పెట్టుబడిదారి రంగాలకు ఉపయోగకరంగా మారిందన్నారు. వ్యవసాయరంగ సంక్షోభం నుంచి బయటపడాలంటే స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. సదస్సులో జిల్లా కార్య దర్శి మాదినేని రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు, గొర్రెల మేకల పెంకపందారుల సంఘం జిల్లా అధ్యక్షులు చింత లచెరువు కోటేశ్వరరావు, రైతుసంఘం నాయకులు దొండ పాటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేస్తున్న టెలీ కమ్యూనికేషన్ సభ్యులు

బోనకల్లు, మే 27: ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన 30 మంది లబ్ధిదారు లకు రూ.11 లక్షల విలువ గల చెక్కులను మండలంలోని తూటికుంట్ల గ్రామంలో లబ్ధిదా రులకు టెలీ కమ్యూనికేషన్ సభ్యులు ఉమ్మనేని కృష్ణ, డాక్టర్ కోట రాంబాబు మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరె క్టర్ తుళ్లూరి లక్ష్మీనారాయణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అనుమోలు వెంకటేశ్వరరావు, నల్ల మోతు సత్యనారాయణ, కన్నేటి సురేశ్, గొడుగు కృష్ణ, బోయినపల్లి మురళీ, సాదినేని రాంబాబు, బండి వెంకటేశ్వర్లు, చంద్ర వెంక ట్రావు, నర్సయ్యశాస్త్రీ, చిగులుపాటి కృష్ణ, గాలి కృష్ణ, తాళ్లూరి రామయ్య, కమతం లక్ష్మయ్య, తుళ్లూరు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## 30 నుంచి యువ చైతన్య సైకిల్ యాత్ర



ఎర్రుపాలెం: మాట్లాడుతున్న ప్రభాకర్‌రావు, ఖమ్మం రూరల్: మాట్లాడుతున్న పొన్నం మురళి

ఎర్రుపాలెం, మే 27: గంజాయి, డ్రగ్స్, మాదక ద్రవ్యాలు నిర్మూలించాలని ఈ నెల 30వ తేదీ నుంచి డీవై ఎఫ్ఐ ఆధ్వర్యంలో మండలంలోని జమలాపురం నుంచి జిల్లా వ్యాప్తంగా యువ చైతన్య సైకిల్‌యాత్ర నిర్వహిస్తు న్నట్లు డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మదాల ప్రభాకర్‌రావు తెలిపారు. మంగళవారం స్థానిక రామిశెట్టి పుల్లయ్యభవ నంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో యువతీ యువకులు ఎదుర్కొం టున్న సమస్యలపై సర్వే నిర్వహించడం జరిగిందని తెలి పారు. ఈ సర్వేలో ప్రధానంగా యువత చెడు వ్యసనాలకు బానిసలు అవుతున్నారని పేర్కొన్నారు. యువత ఆరోగ్యా లు దెబ్బతింటున్నాయని, యువతను చైతన్యవంతం చేసేం దుకు ఈ సైకిల్ యాత్ర నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్ర మంలో చింతనిప్పుల తరుణ్, దూదిగం సాయి, ఆంజనే యులు, ప్రవీణ్, పవన్, కిరణ్, లక్ష్మణ్, పాల్గొన్నారు.

**సైకిల్ యాత్రను జయప్రదం చేయాలి**

ఖమ్మం రూరల్, మే 27: యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా మంచి మార్గంలో పయనించాలని కోరుతూ ఈ నెల30నుంచి సైకిల్ యాత్ర చేపట్టడం జరి గిందని డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి పొన్నం మురళి అన్నారు. మంగళవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరి ధిలోని వరంగల్ క్రాస్‌రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల30న మధిర నియోజకవర్గంలో ప్రారంభమయ్యే సైకిల్ యాత్ర జూన్ 4వ తేదీన రూరల్ మండలంలోకి ప్రవేశించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు నరేష్, జక్కంపుడి కృష్ణ, నరేష్, శ్రీను, పట్టాబి, సూర్యప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి



ప్రచారం నిర్వహిస్తున్న యూటీఎఫ్ నాయకులు

మధిర, మే 27: తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్య మైన విద్యను పొందాలని, ప్రభుత్వ బడులను కాపాడుకోవాలని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు షేక్ రంజాన్, జిల్లా కార్యదర్శులు షేక్ నాగుర్‌వలీ, జీ.రామకృష్ణ పిలుపుని చ్చారు. మంగళవారం ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల నమోదు పెంపుదల కోసం యూటీ ఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రచార జాత మధిర మండలం సిరిపురం, కృష్ణాపురం, మధిర హరిజనవాడ, మడుపల్లి, దెందుకూరు గ్రామాల్లో నిర్వహించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో సుశిక్షితులైన ఉపాధ్యాయులు ఉన్నా రని పేర్కొన్నారు. కార్యక్రమంలో కన్వీనర్ ఏ.వినోదరావు, మండల ప్రధాన కార్యదర్శి ఈ.వీరయ్య, సంఘం జిల్లా కమిటీ సభ్యులు నాగేశ్వరరావు, మధిర మండల ఉపాధ్య క్షుడు షేక్ ఇబ్రహీం, కోశాధికారి బీ.చెన్నయ్య, కార్యదర్శులు వీ.కొండలరావు, ఎండీ.రఫీ, ఎస్.కృష్ణాంజనేయులు, డీ.భాస్కర్‌రావు, ఎం.శ్రీనివాసరావు, డీ.శివాజీ, పఠాన్ బాజీఖాన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీల వేతనాలు విడుదల చేయాలి



ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

కొణిజర్ల, మే 27: ఉపాధి హామీ కూలీలకు పనులు చేసిన వేతనాలను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిధిలోని లక్ష్మీపురం, పెద్దరామపురం, మేకాలకుంట, ఉప్పలచెలక గ్రామాల్లో ఆయన పర్యటించి కూలీల సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేయాలని చూస్తుందని, కూలీల పట్ల ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందన్నారు. ఉపాధి కూలీల సమస్యలపై దేశ వ్యాప్తంగా ఈ నెల 30న కలెక్టరేట్ కార్యాలయం ఎదుట జరుగునున్న ధర్నాలో వేలాది వ్యవసాయ కూలీలు అధికసంఖ్యలో తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో చింతపల్లి ప్రసాద్, బోయినపల్లి శ్రీనివాసరావు, కావూరి సత్యనారాయణ, బాణోతు హరిచంద్, గోంగుర కనకయ్య, పదిమళ్ల నాగయ్య, వెంకటేశ్వర్లు, నాగమణి, స్వప్న పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శుల నిరసన

ముదిగొండ, మే 27: తమ డిమాండ్లను పరి ష్కరించాలని కోరుతూ గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీవో కార్యాలయంలో ఎదుట మంగళవారం నిరసన ప్రదర్శన నిర్వ హించారు. వారు మాట్లాడుతూ తక్కువ వేతనం ఇస్తూ అధిక పనిభారం మోపుతున్నారని అన్నారు. తమను క్రమబద్ధీకరణ చేయాలని డిమాండ్ చేశారు. బయోమెట్రికక్ హాజరు నుంచి మినహాయించాలనీ కోరారు. తాము ఇప్పటి వరకూ తాము పెట్టిన ఖర్చులు వెంటనే విడుదల చేయాలని అన్నారు. అనంతరం ఎంపీవో వాల్మీకి కిషోర్‌కు వినతిపత్రం అందిం చారు. కార్యక్రమంలో కార్యదర్శులు అనిల్, విజయరామారావు, మరీదు రాధిక, మురళీ, రామకృష్ణ పాల్గొన్నారు.

## యువ వికాసం పథకంలో ఫొటో గ్రాఫర్లకు అవకాశం కల్పించాలి



ఎంపీడీవోకు వినతి పత్రం ఇస్తున్న ఫొటో గ్రాఫర్స్

ఖమ్మం రూరల్, మే 27: ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువవికాసం పథకంలో ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్‌కు అవకాశం కల్పించాలని మండల ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు మల్లెల వీరన్న అన్నారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీ డీవో ఎస్ కుమార్‌ను కలిసిన అసోసియేషన్ బాధ్యులు విన తిపత్రం అందజేశారు. వీరన్న మాట్లాడుతూ మండలంలో ఫొటో గ్రాఫర్స్ అప్పులు చేసి కెమెరాలు కొనుగోలు చేస్తు న్నారని అన్నారు. అర్హత కలిగిన ఫొటో గ్రాఫర్స్‌కు యువ వికాసం పథకంలో అవకాశం కల్పించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో అసోసియేషన్ బాధ్యులు టీ.రవి, ఏ.రాంమూర్తి, బీ.సంగయ్య, మస్తాన్, అశోక్, నరేందర్, నాగరాజు, శేఖర్, ప్రవీణ్, మధు, రాము, శంకర్, గోపి, మహేశ్, సాయి పాల్గొన్నారు.

## ఉపాధి హామీ సమస్యలు పరిష్కరించాలి

మధిర, మే 27: ఉపాధిహామీ సమస్యలు పరిష్కరించా లని, పెండింగ్‌లో ఉన్న ఉపాధిహామీ వేతనాలను వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శీలం నర్సిం హారావు, వడ్రానపు మధు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని పలుగ్రామాల్లో పర్యటించి ఉపాధిహామీ కూలీల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ఉపాధిహామీ పనిని నిర్వీర్యం చేస్తూ రద్దు చేసేం దుకు కుట్రలు చేస్తుందన్నారు. ఉపాధిహామీ పని సిబ్బం దికి వేతనాలు రెగ్యులర్‌గా చెల్లించాలని, పాత పద్ధతిలోనే పనులు కల్పించాలని కోరారు. తెలంగాణ వ్యవసాయ కార్మి కసంఘం ఆధ్వర్యంలో జరుగు ఉపాధిహామీ పరిరక్షణ ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

## రౌడీషీటర్ ప్రవీణ్‌పై పీడీయాక్టు

### పోలీస్ కమిషనర్ సునీల్‌దత్

మామిళ్లగూడెం, మే 27: చట్ట విరుద్ధమైన కార్యకలాపాల్లో పాల్గొని ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న రౌడీషీటర్ పేరెల్లి ప్రవీణ్‌పై పీడీ యాక్టు అమలు చేసినట్లు పోలీస్ కమిషనర్ సునీల్‌దత్ మంగళవారం ఒక ప్రటకనలో తెలిపారు. నిందితుడు భూ కబ్జాలు చేస్తూ బెదిరంపులకు పాల్పడుతూ డబ్బులు డిమాండ్ వంటి వరస నేరాలతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న నేపథ్యంలో శాశ్వతంగా చెక్ పెట్టడానికి పీడీ యాక్టు అమలు చేసి హైదరాబాద్ చంచల్‌గూడ జైలుకు తరలించినట్లు పేర్కొన్నారు. గతంలో ఓ హత్య కేసుతోపాటు దోపిడీ, దౌర్జ న్యాలు, హత్యాయత్నం వంటి మూడు కోసుల్లో నేరాలు రుజువు కావడంతో జీవిత ఖైదు శిక్ష అనుభవిస్తూ మంచి ప్రవర్తనతో జైలు నుంచి విడుదలై తిరిగి నేర వృత్తిని కొనసాగిస్తున్నాడని తెలిపారు. గతంలో ఇతడిపై ఖమ్మం, నల్లగొండ జిల్లాలో నమోదైన కేసులు సుమారు 30కేసుల్లో అరెస్టు అయి జైలుకు వెళ్లాడని తెలిపారు. ప్రస్తుతం బెయిల్‌పై తిరుగుతున్న ప్రవీణ్‌కుమార్ భూ వివాదాల్లో తప్పుడు పత్రాలు సృష్టించి ఆక్రమించడం, చంపుతానని బెదిరిం చడం చేస్తున్నాడని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలి గించే విధంగా వరస నేరాలకు పాల్పడే వారిపైనా పీడీ యాక్టు అమలు చేస్తామని హెచ్చరించారు.

## జిల్లాలో 8మంది ఎస్ఐలు బదిలీ

మామిళ్లగూడెం, మే 27 : జిల్లాలో వివిధ స్థానాల్లో పనిచేస్తున్న సబ్ ఇన్‌స్పెక్టర్లను బదిలీ చేస్తూ పోలీస్ కమిషనర్ సునీల్‌దత్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఖమ్మం సీసీఎస్‌లో ఉన్న ఎన్.వెంకటకృష్ణను తల్లాడ పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్‌వోగా, తల్లా డలో పనిచేస్తున్న బి.కొండల్‌రావును ఖమ్మం త్రీటౌన్‌కు బదిలీ చేశారు. సత్తుపల్లి పోలీస్ స్టేషన్‌లో ఎస్‌హెచ్‌వోగా ఉన్న టి.కవితను వేంసూరుకు అక్కడ పనిచేస్తున్న వీరప్రసా ద్‌ను ఖమ్మం టాస్క్‌ఫోర్సుకు బదిలీ చేశారు. ఖమ్మం సీసీఆర్‌బీలో ఉన్న ఎం.రవిని చింత కానికి అక్కడ పనిచేస్తున్న ఎస్‌కే నాగుల్‌మీ రాను సీసీఆర్‌బీకి బదిలీ చేశారు. ప్రస్తుతం పోస్టింగ్ కోసం వెయిటింగ్‌లో ఉన్న కె.మధు బాబుకు ఖానాపురం హవేలీస్టేషన్‌కు, పి.వెంకటేష్‌ను ఖమ్మం రెండో పట్టణ పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేశారు. ఉత్తర్వులు అందు కున్న వారు వెంటనే ఆయా విధుల్లో చేరాలని ఆదేశించారు.

## బదిలీపై వెళ్తున్న తహసీల్దార్‌కు సన్మానం



తహసీల్దార్ దంపతులను సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

బోనకల్లు, మే 27: తహసీల్దార్‌గా పనిచేసి బదిలీపై వెళ్లిన అనిశెట్టి పున్నంచందర్ దంపతులను స్థానిక సాయిబాబా మండపంలో మంగ ళవారం అధికారులు, ప్రజాప్రతినిధులు సన్మానించారు. వారు మా ట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం అధికారుల దగ్గరకు వచ్చినప్పుడు వారి సమస్యను పరిష్కరించినప్పుడు అధికారులపై గౌరవం పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో మధిర ఆత్మ కమిటీ చై ర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చేబ్రో లు మల్లికార్జునరావు, మధిర మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు బం ధం శ్రీనివాసరావు, మాజీ జడ్పీటీసీలు బానోత్ కొండ, మోదుగుల సుధీర్‌బాబు, వేముల ప్రసాద్, పారా ప్రసాద్, తహసీల్దార్ ర మాదేవి, ఆర్ఐలు నవీన్‌కుమార్, మైథిలి, గుగులోతు లక్ష్మణ్, కాంగ్రె స్, సీపీఐ నాయకులు గాలి దుర్గారావు, ఎంగల ఆనందరావు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న కానిస్టేబుల్‌కు సన్మానం



కానిస్టేబుళ్లను సన్మానిస్తున్న ఎస్సైలు, పోలీసు సిబ్బంది

మధిర, మే 27: మధిర రూరల్ పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూ బదిలీపై వెళ్తున్న శంకర్‌రావును, మధిర పట్టణ పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూ బదిలీపై వెళ్తున్న సత్యనారాయణ, శ్రీనివాస్‌రాజ్, వెంకటేశ్వరరావును మధిర పట్టణ ఎస్సై డీ.రమేష్, పీఎస్సై నవిత రూరల్ ఎస్సై లక్ష్మీభార్గవి, సిబ్బంది మంగళవారం సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల విషయంలో ఎంతో నీతినిజాయితీగా పనిచేశారని, ఎక్కడున్నా విధుల పట్ల బాధ్యతతో వ్యవహరిస్తూ ఉన్నత స్థానం అదిరోహించాలని అన్నారు. క్యాక్రమంలో ఏఎస్సైలు లచ్చు, సిబ్బంది మాధవి, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## వేంసూరు ఎస్సైగా కవిత



ఎస్సై కవిత

వేంసూరు, మే 27: సత్తుపల్లిలో ఎస్సైగా పని చేస్తున్న కవిత బదిలీ పై వేంసూరు వచ్చారు. వేంసూరు ఎస్సైగా పనిచేస్తున్న వీరప్రసాద్ ఖ మ్మం టాస్క్‌ఫోర్సుకు బదిలీ అయ్యారు. కానిస్టే బుల్ యాలాద్రి లక్ష్మణ్‌రావు, శ్రీనివాస్, ఫరీద్, వెంకటరత్నం, ప్రకాశ్ బదిలీపై వెళ్లనున్నా రు. వేంసూరు పోలీస్‌స్టేషన్‌కు ఇప్పటి వరకు మహిళా ఎస్సై రా లేదు. వేంసూరు పోలీసు స్టేషన్‌కు ఎస్సై కవిత మొట్టమొదటి మహిళా ఎస్సై.

## తల్లాడ ఎస్సై బదిలీ

తల్లాడ, మే 27: తల్లాడ పోలీస్‌స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వహి స్తున్న బీ.కొండలరావు ఖమ్మం త్రీటౌన్‌కు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో ఎస్సైగా బీ.వెంకటకృష్ణ రానున్నారు.

## లాంగ్‌జంప్‌లో స్టేట్ మీట్‌కి ఎంపిక



పూనాటి అలోక్

ఖమ్మం అర్బన్, మే 27 : సికింద్రాబా ద్‌లోని జింఖానా గ్రౌండ్స్‌లో జూన్ 1వ తేదీన జరిగే అథ్లెటిక్స్ స్టేట్ మీట్‌కి ఖమ్మా నికి చెందిన పూనాటి అలోక్ ఎంపికైనట్లు అథ్లెటిక్స్ సంఘం సెక్రటరీ షఫీక్ అహ్మద్ తెలిపారు. అండర్–10 లాంగ్‌జంప్ విభాగంలో జిల్లాస్థాయిలో ప్రతిభ కన బర్చి స్టేట్‌కి అర్హత సాధించినట్లు పేర్కొ న్నారు. అలోక్‌ను కోచ్‌లు గౌస్, అలీం పలువురు అభినందించారు.

## రైల్వే అండర్‌బ్రిడ్జి వద్ద కల్వర్టు నిర్మించాలి

మధిర, మే 27: రైల్వే అండర్‌బ్రిడ్జి వద్ద కొత్త కల్వర్టర్ నిర్మించా లని పట్టణంలోని లడకబజార్ మహిళలు మంగళవారం మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. పట్టణంలోని 18వ డివిజన్ లడకబజార్‌లో రైల్వే మూడో లైన్ నిర్మాణం వల్ల కల్వర్టర్ మూసుకొని పోయి వదరనీరు వెళ్లే పరిస్థితి లేదని తెలిపారు. కొత్త కల్వర్టర్ నిర్మించి అకాల వర్షాలు కారణంగా వరదనీరు నుంచి నివాస ప్రాంతాలకు కాపాడాలని కోరారు. స్పం దించిన మున్సిపల్ కమిషనర్ వెంటనే పరిశీలించి వరదనీరు నివాస ప్రాంతాలను ముంపునకు గురికాకుండా తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వనపర్తి కళావతి, సాజిదా, హనీఫాబీ, బేగం, జాన్‌బీ, ఖాసీంబీ, మరియమ్మ పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds
టెలికాలర్స్ కావలెను
★ ప్రముఖ ఎడ్యుకేషనల్ కన్సల్టెన్సీ నందు పనిచేయుటకు మంచి వాక్ చాతుర్యం కలిగిన మహిళ టెలికాలర్ కావలెను. జీతం : 10,000/– నుండి 20,000/–వరకు ఇవ్వబడును. సంప్ర: 8297529999
KMM-

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.




మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616